www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం 30 జూన్ 2025

సంపుటి :07 సంచిక : 34 , పేజీలు : 12 వెల:రూ.5/-

తెలుగు దినపత్రిక

## జూలై 4 న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్‌లో జరిగే సభ విజయవంతం చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





## అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా

# కృషి చేస్తాం

**జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**

**ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం, కార్యాలయ ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**

**నిజామాబాద్ వెలుతురు జూన్ 29, 2025:** తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు. నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం రోజున ప్రారంబించారు.

ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు. ఆహార పదార్థాలలోనే కాకుండా, శుభ కార్యాలలో, ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం







పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు. పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ, దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు.

దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ కు



### నిజామాబాద్‌లో కేంద్ర పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా..

ఇందూరు రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారు మాట్లాడిన ముఖ్యాంశాలు

- పసుపు బోర్డు ప్రారంభించడం నా అదృష్టం
- పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు ప్రధాని ఇచ్చిన హామీ నెరవేరింది
- పసుపు బోర్డు వల్ల ప్రపంచంలోని పలు దేశాలకు నిజామాబాద్ పసుపు వెళ్తుంది
- ఇందూర్ రైతుల పోరాటాన్ని గుర్తించిన మోదీ సర్కారు పసుపు బోర్డును ఏర్పాటు చేసింది.
- ఇప్పుడు పసుపు పంటకు నిజామాబాద్ క్యాపిటల్ సిటీ
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..
- అనాదిగా నిజామాబాద్ రైతులు పసుపు సాగు చేస్తున్న బయట మార్కెట్లో గుర్తింపు అనుకున్న స్థాయిలో దక్కలేదు.
- పసుపు బోర్డు ఏర్పాటుతో ఇందూర్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.
- ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఎక్స్? పోర్ట్? పసుపు బోర్డు చేస్తోంది.
- పసుపు యాంటిబయోటిక్. పసుపు మన దైనందిన జీవితంలో భాగం.. ఇక్కడి పసుపుకి జియో ట్యాగింగ్ చేస్తున్నాం.
- 2030 లోపు 1 మిలియన్ డాలర్ పసుపు ఎగుమతి ప్రణాళిక చేశాం.
- పసుపు రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటు చేస్తాం.
- 2025 లో పసుపుకి రూ.19 వేల ధర వచ్చింది. రానున్న మూడేళ్లలో పసుపు ధర రూ.6వేల నుంచి రూ.7వేల అధికం కానుంది.
- బోర్డు ద్వారా పసుపు ఉత్పత్తి కూడా పెరగనుంది.
- భారత కో ఆపరేటివ్ బ్రాంచ్, భారత్ కో ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ బ్రాంచీలు ప్రారంభిస్తాం.
- దేశంలోని పసుపు రైతులకు అభినందనలు

నిజామాబాదు వెలుతురు జూన్ 29:

### సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



## అందరికీ ఇచ్చారు అవకాశం

# బీజేపీకి ఇవ్వండి అధికారం

- రైతును రారాజు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం
- పసుపు బోర్డు సాధించుకున్న ఇందూర్ రైతులు హీరోలు
- ధర్మపురి అరవింద్ పసుపు అరవింద్ అయ్యారు
- ఇందూరు రైతు మహాసమ్మేళన సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- బండి సంజయ్ పేరు ప్రస్తావించగానే చప్పట్లతో దద్దరిల్లిన సభ
- ప్రజా స్పందనను ఆస్వాదిస్తూ సంజయ్ ప్రసంగాన్ని విన్న అమిత్ షా



**నిజామాబాదు వెలుతురు జూన్ 29:** "తెలంగాణ ప్రజలారా.... మీరు అందరికీ ఇచ్చారు అవకాశం. ఈసారి బీజేపీకి ఇవ్వండి అధికారం" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు. నిజామాబాద్ లో ఆదివారం రోజున పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అద్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ లేచి మాట్లాడేందుకు సిద్ధమవ్వగానే చప్పట్లతో సభ దద్దరిల్లింది. ప్రజా స్పందనను





చూసిన అమిత్ షా నవ్వుతూ బండి సంజయ్ ప్రసంగాన్ని ఆలకించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

నిజామాబాద్ జిల్లా వాళ్లు గొప్పోళ్లు. మీరు కొట్లాడి సాధించుకున్నరు. మీరంతా లేచి అమిత్ షాకు ధన్యవాదాలు తెలపాలని కోరుతూ చప్పట్లు కొట్టండి(అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు). ఇందరూ రైతులు హీరోలు. మీరు చేసిన ఉద్యమాలు మామూలు కాదు. అరవింద్ ను అంతా పసుపు అరవింద్ అంటున్నారు. మాది రైతు ప్రభుత్వం. రైతును రాజును చేయాలనేది గత నినాదం.. కానీ రైతును రారాజు, మహారాజు చేయాలనేది మోదీ సర్కార్ నినాదం. తెలంగాణ ప్రజలారా... మీ అందరినీ ఒకటే కోరుతున్నా... అందరికీ ఇచ్చారు అవకాశం... బీజేపీకి ఇవ్వండి అధికారం. భారత్ మాతా కీ జై...

### భద్రాచలం ఆదివాసీ మహిళలకు ప్రధాని మోదీ ప్రశంసలు



**న్యూ ఢిల్లీ,:** భద్రాచలం జిల్లాకు చెందిన ఆదివాసీ మహిళలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. భద్రాచలం ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని, ఆ బిస్కెట్‌లు



## నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

- ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం,
- నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం,
- మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు,
- ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా.. బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక,
- తప్పులు పునరావృతం కావొద్దని, 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన,
- రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు

### మహా న్యూస్ పై దాడి... గెల్లు శ్రీనివాస్ అరెస్ట్... మధుసూదనాచారి, బాల్క సుమన్ పై కేసు

హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్

అరెస్టును అడ్డుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, నేత బాల్క సుమన్‌పై కేసు

దాడి వెనుక బీఆర్ఎస్ ఉందని ఆరోపించిన కాంగ్రెస్

ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

దాడికి ముందు ఛానల్‌ను విమర్శిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

## జూలై 4 న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్‌లో జరిగే సభ విజయవంతం చేయాలి

**గాంధీ భవన్ వెలుతురు జూన్ 29:**

గాంధీ భవన్ లో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశం.. సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ,ఎమ్మెల్సీలు బలమురి వెంకట్, అమీర్ అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్లు అంజన్ కుమార్ యాదవ్ , అజారుద్దీన్ ,కార్పోరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్ గౌడ్, మెట్టు సాయికుమార్,కాల్వ సుజాత, పోటీచేసిన అభ్యర్థులు, కార్పొరేటర్లు ఇతర ముఖ్య నేతలు జూలై 4 న తేదీ హైదరాబాద్ కి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన నేపధ్యంలో హైదరాబాద్ లో జరిగే సభ విజయవంతం పై నేతలకు దిశా నిర్దేశం.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే సభ ను విజయవంతం చేయాలి.. ప్రతి ఒక్క నియోజకవర్గం నుండి జన సమీకరణ చేయాలి.. పార్టీ కోసం కష్టడిన వారికి ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం.. దేవాలయ కమిటీ లు ,మార్కెట్ కమిటీలు ఇతర ఏ నామినేటెడ్ పదవులు ఉన్న త్వరలోనే భర్తీ చేస్తాం.. ప్రభుత్వం పార్టీ సమన్వయం చేసుకోవాలి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలి.. హైదరాబాద్ లో ఖాళీ స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. ఎన్నో సంక్షేమ పథకాలు ,అభివృద్ధి చేస్తున్నాం

## సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 26 న గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాలు ప్రారంభం అయ్యాయి.. ఈరోజు ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.. జూలై 1 న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరుగుతుంది జూలై 13 ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలు.. 14 న రంగం కార్యక్రమం ఉంటుంది.. 20 వ తేదీ లాల్ దర్వాజా సింహవాహిని బోనాలు జరుగుతాయి జంట నగరాల్లో బోనాల ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు హైదరాబాద్ ఆషాఢ మాస బోనాలు ఉత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యులు అయి అమ్మవారి కృపకు పట్టుకు కాగలరు..

## భద్రాచలం ఆదివాసీ మహిళలకు ప్రధాని మోదీ ప్రశంసలు

హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని ప్రధాని వెల్లడించారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ఆదివారం ప్రసారమైన తన మన్ కీ బాత్‌లో గుర్తుచేశారు.ఈ మహిళలే మూడు నెలల్లో 40 వేల శానిటరీ నాప్కిన్‌లను తయారు చేసి విక్రయించారని చెప్పారు. వారుని తాను అభినందిస్తున్నానని అన్నారు. 50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ విధించిన వాళ్లు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని ప్రధాని మోదీ విమర్శించారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తుచేశారు.

పరిమిత వనరులతోనే సాధన..

మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. వారు పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. దేశంలోని చిన్నారులకు వారు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాలని సూచించారు. అదేవిధంగా మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దాని ప్రత్యేకతని తెలిపారు. భారత్ ట్రకోమా రహిత దేశంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని ప్రధాని గుర్తుచేశారు. అదేవిధంగా యోగా డే గురించి కూడా ఆయన ప్రస్తావించారు. యోగాలో డే లో లక్షలమంది పాల్గొన్నారని చెప్పారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో బౌద్ధ క్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందని చెప్పారు. అందరూ తమతమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలని సూచించారు. అదేవిధంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు ప్రధాని అభినందనలు తెలిపారు.



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన కొల సోమక్క గారికి అనారోగ్యానికి గురి కావడం జరిగింది.. ఇది తెలుసుకున్న గ్రామనికి చెందిన కోలా రమేష్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ గారి దృష్టికి తీసుకవెళ్ళడం జరిగింది, వారు వెంటనే స్పంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ను 45,000వేల రూపాయల చెక్ ను రిలీజ్ చేయడం జరిగింది... ఈ చెక్ ని స్థానిక గ్రామ నాయకులు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబనికి ఇవ్వడం జరిగింది...

**తిరుమలగిరి వెలుతురు జూన్ 29:**

## అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తాం

అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్, ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు.

2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ఠ మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనసూయ సీతక్క, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని, ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు.

## నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

తప్పులు రిపీట్ చేయొద్దు!

గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. "2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరాయి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేకుంటే టాటా చెప్పేస్తారు

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి" అని సూచించారు.

ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడతా... మంచి చెడులు వివిస్తా

ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. "ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లు ఉంటే సరి చేసుకుందాం

పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. "ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తవమిది

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. "2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

కార్యకర్తలను మరువొద్దు

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. "64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. విధానాలు ఎంత బాగున్నా, వాటి అమలులో లోపాలుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధ్యతగా పనిచేయాలి. 2029లో గెలుపే నా ప్రణాళిక. అందుకోసం కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్‌గా పనిచేయాలి" అని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదులు, రౌడీలతో రాష్ట్రానికి ప్రమాదమని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## మహా న్యూస్ పై దాడి... గెల్లు శ్రీనివాస్ అరెస్ట్... మధుసూదనాచారి, బాల్క సుమన్ పై కేసు

హైదరాబాద్‌లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'మహా న్యూస్' కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దాడికి సంబంధించి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా, ఆయన అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎంపీ బాల్క సుమన్‌పైనా కేసు నమోదు చేశారు.

పోలీసుల విధులకు ఆటంకం

శనివారం జూబ్లీహిల్స్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఆ సమయంలో మధుసూదనాచారి, బాల్క సుమన్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై మరో కేసు నమోదు చేశారు. దాడి ఘటనలో నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసులు బుక్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాడిని ఖండించిన కాంగ్రెస్

ఈ దాడిని అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం మహా న్యూస్ కార్యాలయాన్ని సందర్శించి, జర్నలిస్టులు, సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ దాడి వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. తమ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పాపం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ ఇలాంటి దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశం లేదని, ఈ అంశంపై కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

"రాజకీయ నాయకుల ఫోన్లే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో చిచ్చు పెట్టారు," అని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత మీడియాకు ఉందని, తమపై పెయిడ్ ఛానళ్లలో ఎన్నో వ్యతిరేక కథనాలు వచ్చినా తాము ఎప్పుడూ భౌతిక దాడులకు దిగలేదని ఆయన స్పష్టం చేశారు. కేటీఆరే స్వయంగా గూండాలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

జర్నలిస్టుల ముసుగులో... అంటూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్ : దాడి జరగడానికి ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సదరు ఛానల్ ప్రసారం చేసిన ఒక బులెటిన్‌ను విమర్శిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "జర్నలిస్టుల ముసుగులో ఉన్న కొందరు నీచులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు. వారి అభిప్రాయాలను నేను పట్టించుకోను. కానీ, పదేపదే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం నా కుటుంబం, స్నేహితులు, పార్టీ శ్రేణులను బాధిస్తోంది. ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు బాగా తెలుసు, వారితో తగిన రీతిలో వ్యవహరిస్తాను" అని కేటీఆర్ తన పోస్టులో హెచ్చరించారు. ఈ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే దాడి జరగడం గమనార్హం.

## స్వర్గీయ పెండెం రాములు ఆశయ సాధన తో నోట్ బుక్స్ మరియు మెరిట్ స్కాలర్షిప్ పంపిణీ

**సూర్యాపేట వెలుతురు జూన్ 29:**




ఆదివారం రోజున పద్మశాలి సేవాసమాజ ట్రస్ట్, పద్మశాలి భవన్, పొట్టి శ్రీరాములు సెంటర్ నందు 300 మంది పద్మశాలి విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు మరియు 22 మంది పదవ తరగతి, ఇంటర్ రెండవ సంవత్సరం పాసైన విద్యార్థిని విద్యార్థులకు 1500 రూపాయలు చొప్పున మెరిట్ స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలి సేవా సమాజ ట్రస్టు అధ్యక్షులు పెండెం చంద్ర శేఖర్, పద్మశాలి ప్రముఖులు ముఖ్యఅతిథిగా మంచే పరమేశం తహసిల్దార్ గుమ్మడిదల, డాక్టర్ బి లక్ష్మీనారాయణ డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డాక్టర్ రాకేష్ చంద్ర మహేశ్వరం, విడెం వెంకటేశ్వర్లు గెజిటెడ్ హెడ్మాస్టర్, ప్రముఖ అడ్వకేట్ పెండెం వాణి విద్యార్థిని విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి చల్ల మల్ల వెంకటరమణ, కోశాధికారి పెండెం కృష్ణ కుమార్, మానుపురి రాములు,



డాక్టర్ పెండెం వెంకటరమణ, రావిరాల మల్లయ్య, ఎలాగందుల రామలింగయ్య, మానుపురి ప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మన్ కి బాత్ కార్యక్రమానికి, హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ 123వ కార్యక్రమానికి, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, బెల్లంపల్లి మండలంలోని 85వ బూతులో ముఖ్య అతిథిగా పాల్గొని వీక్షించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలొ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ , వైద్య శ్రీధర్ , మండల అధ్యక్షులు గజెల్లి రాజకుమార్, ముత్తె రాములు, లక్ష్మణ్, సాయి, శ్రవణ్, అఖిల్ గౌడ్, రాకేష్, ఓంకార్, శ్రావణ్, సంజీవ్, అన్వేష్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### మంచిర్యాల పట్టణ లైన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 29**

మంచిర్యాల జిల్లా కేంద్ర లోని పట్టణ లైన్స్ క్లబ్, నూతన కార్య వర్గం, ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.అధ్యక్షునిగా, కారుకూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా పోటు సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా రామస్వామి. ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వాకర్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటాం

- అనంత చంద్రశేఖర్ గౌడ్






**చండూరు వెలుతురు జూన్ 29:**
ఆదివారం రోజున చండూరు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యకర్తలను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాల్సివుంది చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి మన ప్రియతమ నాయకులు రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో సాధ్యమవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ తమ వార్డుల లో సమస్యలను తెలుసుకొని తమ ద్రుష్టి కి తీసుకురావాలని తెలియజేశారు,ఎవరైతే కిందిస్థాయి లో పని చేసి ప్రజల పక్షాన ఉంటారో వారికే రాబోయే ఎలక్షన్లలో అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమస్యల పరిష్కారం అభివృద్ధి ద్యేయంగా పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి పనిచేస్తూ 10వార్డుల లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేయాలని తెలిపారు,కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కల్మికొండ జనార్ధన్ నల్లగంటి మల్లేశం,మాజీ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, మాజీ ఎంపిటిసి కారింగు రామ్మూర్తి మరియు ముఖ్యమైన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంతంపేట గ్రామంలో పర్యటన



**గట్టుప్పల్ వెలుతురు జూన్ 29:**
నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఈరోజు ఉదయం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి పాదయాత్ర చేశారు. గ్రామంలో వివిధ సమస్యలపై వారి ఇంటి వద్దకు వారికి ఉన్న సమస్యలను పూర్తిగా వివరాలతో అడిగి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో సైడ్ డ్రైనేజీలను సిసి రోడ్లను వీధిదీపాలను కరెంటు స్తంభాలను అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను వాటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సురిగి రాములు ఫ్లోరోసిస్ వికలాంగులని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించి అతనికి సంబంధించిన వీలుచైర్ను వాటి వివరాలను తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ కార్యక్రమాలను అదేవిధంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వాటి వివరాలను ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియర్ నాయకులు కంచుకట్ల సంపత్ నామాపురం గ్రామం మాజీ ఉప సర్పంచ్ భీమనపల్లి రాములు అది కూడా మండలం జిల్లా ప్రాదేశిక సభ్యు లు నేతరి యాదయ్య అంతంపేట మాజీ సర్పంచ్ శేఖర్ కంచుకట్ల రాకేష్ మర్రిగూడ మండలం జిల్లా ప్రాదేశిక సభ్యులు పాశం సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ తేరేపల్లి సర్పంచ్ తిరుమల మునుగోడు నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న "కాట"




**పటేల్‌గూడ వెలుతురు జూన్ 29:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటేల్‌గూడ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కమ్యూనిటీ అభివృద్ధికి ఇలాంటి వసతులు ఎంతో అవసరం. ప్రజలు కలసిమెలసి ఉండేందుకు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ నివాసితులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

**- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 29:**



ఆదివారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

## మునుగోడు పట్టణంలోని కమ్మగూడెం గురుకుల బాలికల పాఠశాల సందర్శించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### పలు సమస్యలను గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థినులు



**మునుగోడు వెలుతురు జూన్ 29:**
ఆదివారం తమ పిల్లల్ని కలవడానికి మునుగోడు పట్టణంలోని కమ్మ గూడెం గురుకుల హాస్టల్ దగ్గరికి పేరెంట్స్ రావడంతో.. హాస్టల్ గేటు ముందు పెద్ద సంఖ్యలో పేరెంట్స్ ఉండడాన్ని చూసి అటుగా వెళుతున్న గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాహనాన్ని ఆపారు. మధ్యాహ్నం 1:30 గంటలకు పిల్లల్ని కలవడానికి అనుమతి ఉండడంతో.. పేరెంట్స్ అందరు గేటు దగ్గర ఎదురుచూస్తున్నారు.. పాఠశాలలోకి వెళ్లి 1:00 గంటకి లోనికి అనుమతి ఇవ్వండని డ్యూటీ టీచర్స్ చెప్పారు... విద్యార్థినిలు నీరు రావడంలేదని, భోజనం లో సరిపడా పెట్టడం లేదని కొన్ని సమస్యలను గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు... నీటి సమస్య ఎందుకు వస్తుందని డ్యూటీ డాక్టర్స్ అడగడంతో విద్యుత్ సరఫరా సరిగా లేదని చెప్పారు వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్య లేకుండా చూడాలన్నారు.. మెస్ కాంట్రాక్టర్ ను క్వాలిటీతో సరిపడా భోజనం పెట్టాలని, మరోసారి విద్యార్థినుల నుండి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని, మరో సారి ఇలా జరగకుండా చూడాలని హెచ్చరించారు...

## రేఖ బుగ్గయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 29**
మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య తండ్రి రేఖ బుగ్గయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జనం పెల్లి గ్రామంలో వారి నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి. జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు జెట్టి సైదులు, నడిగోటి కృష్ణ, వంగాల యాదయ్య, నక్క నరేందర్, సింగం మల్లేశం, నల్ల సైదులు, మేడబోయిన మహేష్, పోషబోయిన ఆనంద్, నక్క మల్లయ్య, రేముడాల వెంకన్న, బైరు శ్రీను, గట్టు రాములు, కోనేటి యాదయ్య, కోసని నరసింహ, పోష బోయిన ఎర్రయ్య, ఎర్రబోయిన సత్తయ్య, పోషబోయిన మల్లయ్య, గట్టు ముత్తయ్య, ఎర్రబోయిన గోపాల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**జీడిమెట్ల వెలుతురు జూన్ 29:**
ఆదివారం రోజున 132 - జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023 లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణకుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కు మాజీ ఎంపీ కవిత పరామర్శ..



**నెల్లికుదురు, జూన్ 29,వెలుతురు:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండల సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ కిడ్నీ సమస్యతో దయాలసిస్ చికిత్స పొందుతున్నాడనే విషయం తెలుసుకుని మాజీ ఎంపీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బ్రాహ్మణ కొత్తపల్లి లోని ఆయన స్వగృహానికి ఆదివారం వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు బొల్లు మురళీ కృష్ణ యాదవ్,బత్తిని అనిల్ గౌడ్,జెల్ల ఉపేందర్ ఉన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం సాధించేవరకు

# పోరాటం సాగిద్దాం రండి

### రెబ్బసు రాములు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 29**
నియోజకవర్గం గత 2008లో డిలిమిటేషన్ కమిటీ రద్దు చేయడం జరిగినది.కేంద్ర ప్రభుత్వం డెలిమిటేషన్ కమిటీ 2026 లో తిరిగి నియోజవర్గాల పునర్విభజన జరుగుతున్న సందర్భంగా, మన రామన్నపేట నియోజవర్గం ప్రకటించే వరకు మనం అందరి సహకారంతో మనం అందరం కలిసి ముందుకు సాగుదామని, రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం ఎల్లుండి జూలై ఒకటి మంగళవారం రోజు రామన్నపేట పట్టణంలో మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ ఉప్పలమ్మ గుడిలో జరిగే సమావేశానికి వివిధ పార్టీల అధ్యక్షులు,కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వృత్తి సంఘాల నాయకులు మండలంలోని మహిళా సంఘాల నాయకురాల్లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కవులు, కళాకారులు, మేధావులు, విద్యావంతులు, రిటైర్డ్ ఆఫీసర్లు అందరం సమావేశంలో పాల్గొని చర్చించి ముందుకు పోవడానికి ఎజెండా రూపొందిద్దామని, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటనలో కోరారు.



## సొంత నిధులతో సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణం

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్**





**అమీన్‌పూర్ వెలుతురు జూన్ 29:**
అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సొంత నిధులతో పూర్తి చేయించిన నేపథ్యంలో ఈ రోజు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ముఖద్వారాన్ని ప్రారంభించి, కాలనీ వాసుల అభినందనలు అందుకున్నారు.దఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, నా వంతు కృషి చేయడం నా బాధ్యత. ఈ ముఖద్వారం మీ అందరికీ ఉపయోగకరంగా, కాలనీకి శోభను తెచ్చేలా ఉండాలి. అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీతో ఉంటాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రబాకర్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ సంఘాల నాయకులు






**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**
శనివారం సాయంత్రం బిసి సంక్షేమ శాఖ గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రబాకర్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ సంఘాల నాయకులు కలిసిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ అఖిల బారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల వేములయ్య గౌడ్ , సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షులు పంజాల శ్రవన్ గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ్ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ సామాజిక సేవకులు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్ గౌడ కుల హక్కుల పరిరక్షణ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణ గౌడ్ గౌడ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు గజ్జేల సత్య రాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సహజవనరులైన సోలార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

- క్రిసోల్ సోలార్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కొంపల్లి వెలుతురు జూన్ 29:**
ఆదివారం రోజున కొంపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ వనరులైన సౌరవిద్యుత్ ను అందరూ వినియోగించుకోవడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్న దళారులను నమ్మొద్దు

- కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి వెలుతురు జూన్ 29:**
భువనగిరి పట్టణంలోని 18 వార్డు లో వార్డు ఆఫీసర్ పేరు చెప్పి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులకు గాను అందే నరేష్ 20 వేలు వసూలు చేయడం జరిగిందని అభియోగం వచ్చినందున అట్టి విషయంపై అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల వంటి వాటిని ఇప్పిస్తామని లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలతో పాటు, క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాట నమ్మవద్దని అలా ఎవరైనా వస్తే తమ దృష్టికి తీసుకొని రావాలని, అట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని దళారులను నమ్మొద్దని ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం 5 లక్షలు సహాయం అందిస్తుందని, ఎవరైన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పిన వారిని నమ్మోదని కలెక్టర్ తెలిపారు.

## అమ్మా,నాన్నల విలువల పెంపకం నిరంతర శ్రమతోనే డాక్టరేట్ సాధించా..

- హిందీ ఉపాధ్యాయులు బలరాం..



**ఇనుగుర్తి,జూన్ 29 వెలుతురు:**
నిరుపేద కుటుంబం అయినప్పటికీ,అమ్మానాన్నల నైతిక విలువలు క్రమశిక్షణతో కూడిన పెంపకం.. అలుపెరగని నిరంతర శ్రమ,పట్టుదలతో హిందీ సాహిత్యంలో పీహెచ్డీ డాక్టరేట్ సాధించానని మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి హై స్కూల్ గ్రేడ్-1 హిందీ పండిట్ అంకుష్కర్ బలరాం తెలిపారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొ.డా.సంగీత వ్యాస్ పర్యవేక్షణలో "సూర్యబాల ఇందు బాలి కే కహాని సాహిత్యమే మూల్య ప్రయోజన "అంశంపై పరిశోధన చేశానన్నారు.దీంతో ఓయూ హిందీ విభాగ అధ్యక్షురాలు డా.మాయాదేవి చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా అందుకున్నట్లు తెలిపారు.కోమటిపల్లి హెచ్.ఎం ఎ.జ్యోతి తో పాటు, సహఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ,రాజయ్య ,రంగయ్య ,నరేందర్ ,దయాకర్ ,మాధవ్,మధూకర్ ల సహకారం మరువలేనిదన్నారు. బలరాం ను గ్రామస్తులు, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు రవీంద్ర భారతిలో అందుకున్న చీకూర్ లీలావతి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి హనుమంతరావు పాల్గొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్టూడెంట్ గా చీకురి లీలావతి విన్నపం ఒక పోరాడే వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కీ తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు2025 శ్రీ దైవిజ్ఞ శర్మ సరస్వతి ఉపాసకులు చేతుల మీదుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో సన్మానం. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ ఏవీ కాలేజీలో.. ప్రముఖులు రహస్య మీటింగ్లో ఆంధ్రా లెక్చరర్ ఎదిరించి ఆ మీటింగ్ లో పాల్గొంనా కొంతమంది స్టూడెంట్స్ చిన్నదాన్ని నీకెందుకు దెబ్బలు తగ్గుతాయి జైల్లో వేస్తారు అనేసి చాలా భయపెట్టిన నా అడుగులు ముందుకే సాగాయి, తర్వాత మిలియన్ మార్చ్ లో పోలీస్లను, ఆంధ్ర స్టూడెంట్స్ ఎదిరిస్తూ.. పిడికిలి బిగించి ఈ సందర్భంగా తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నిర్వాహకులు అధ్యక్షు లు బోయ గోపి, సీఈవో పరమేశ్వరి ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ ఆత్మహత్య కేసు... లొంగిపోయిన పూర్ణచందర్... 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ గత రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోవడం తెలిసిందే. దాంతో, పోలీసులు నేడు అతడిని జడ్జి ముందు హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి, పూర్ణచందర్ కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు అతడిని చంచల్గూడ జైలుకు తరలించారు. స్వేచ్ఛ, పూర్ణచందర్ వారం రోజుల క్రితం ఇద్దరూ కలిసి అరుణాచలం వెళ్లి, మూడు రోజుల క్రితమే నగరానికి తిరిగి వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నేత ప్రమేయం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ.. పూర్ణచందర్ తో కొన్నాళ్లుగా సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలో తన నివాసంలో ఫ్యాన్ కు ఉరేసుకుని విగతజీవురాలిగా కనిపించింది. స్వేచ్ఛకు ఓ కుమార్తె ఉంది.

# బీసీ చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తులకు అద్భుత స్పందన

- వృత్తి కళాకారులకు త్వరలో శిక్షణ
- ప్రజల్లో పెరిగిన పర్యావరణ స్పృహ
- బీసీ చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు
- ఐదు రోజుల ఎగ్జిబిషన్ ముగింపు




**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**
తెలంగాణ ప్రభుత్వము బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదురోజుల ప్రదర్శన నేటితో ముగిసింది. ఈనెల 25 నుంచి ఐదు రోజులుగా నిర్వహించిన బి.సి. చేతివృత్తుల కళాకారులు తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన (Exhibition cum sale)
ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహము ప్రక్కన గల ప్రదేశములో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ చేతి వృత్తుల వారు మొత్తం 30 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఐదు రోజుల్లో వేలాది మంది పర్యావరణ ప్రేమికులు విచ్చేశారు.
కుమ్మరి వారు తయారుచేసిన మట్టిపాత్రలు, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసలవారి సామగ్రి అలాగే పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట మొదలైన చేనేత ఉత్పత్తులు, గౌడన్నలచే 'నీరా' స్టాల్, ఇతర బిసి వర్గాలు తయారుచేసిన వస్తువులను ప్రజలు కొనుగోలు చేశారు. తెలంగాణ వంటకాలు, చేపలు, రొయ్యల వంటకాలను ఆస్వాదించారు.
బీసీ చేతివృత్తుల వారి పర్యావరణ హితమైన ఉత్పత్తుల ప్రదర్శనకు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి చేయూత నిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఇక్కడికి వచ్చిన చేతివృత్తుల వారికి ఉచితంగా స్టాల్ ఇవ్వడంతో పాటు వసతి భోజన సదుపాయాలు కల్పించాం. ప్రతి ఏడాది ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయాలని వృత్తి కళాకారుల నుంచి వస్తున్న అభ్యర్థనను ప్రభుత్వానికి తెలియచేస్తాం. వచ్చే నెలలో వృత్తి కళాకారుల కు ఆధుని పద్ధతులలో శిక్షణ అందిస్తున్నాం.

**అలోక్ కుమార్, సిఇవో, ఎంబిసి కార్పొరేషన్, బీసీ సంక్షేమ శాఖ.**


పర్యావరణ హితమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం.
ఈ ప్రదర్శన ద్వారా వృత్తి కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం తో పాటు ప్రజలకు అందుబాటులోకి పర్యావరణ హితమైన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం కల్పించారు.

**సురేష్ గుప్త, పర్యావరణ వేత్త**

మట్టి గణపతులు, రాఖీలు, నగలు చేసేందుకు బీసీ కార్పొరేషన్ శిక్షణ ఇచ్చారు. మేం స్వయం గా తయారు చేసిన ఉత్పత్తులను నేరుగా ప్రజలు కు అందించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. మట్టి వస్తువులకు ఎంత ఆదరణ ఉంది. ప్రదర్శన కు వచ్చిన వారు చిన్నాపెద్దా తేడా లేకుండా మట్టి కుండలను తయారు చేయడం సంతోషంగా అనిపించింది. మట్టి ఇంటికి, వంటికి మంచిది అన్నవిషయం అందరికీ తెలియాలి అన్నదే మా తాపత్రయం.

**ధనలక్ష్మి, వర్షిణి, కుమ్మరి కళాకారులు, సంగారెడ్డి**

బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. మాకు ఇంత మంచి అవకాశం కల్పించారు. మా చేతివృత్తుల వారికి చేయూత నిచ్చారు. ఇంకా ఇలాంటి ప్రదర్శన లు ఎన్నో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.



**నర్సింహ, మేదరి కళాకారుడు, నారాయణ్ పేట.**

చేతి వృత్తుల వారి సృజనాత్మకత ప్రతిబింబించే ఆ ప్రదర్శనకు ప్రముఖులు, ప్రజలు విచ్చేసి తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేశారు . పూసల కులం వారికి చేయూత నివ్వాలి.

**ధనలక్ష్మి, నల్లగొండ.**






బోనాల సందర్భంగా మట్టి కుండలకు ప్రత్యేక అలంకరణ చేశాం. బోనం కుండలు, మట్టి పాత్రలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయడం సంతోషంగా ఉంది.
తాటి ఆకులతో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నాం, ఐదు దశాబ్దాల నుంచి వేలాది మంది కి శిక్షణ ఇచ్చాను. ఇప్పుడు మార్కెటింగ్ కల్పించడం ఆనందంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి అవకాశం ఇవ్వలేదు.

**కెబిటి సుందరి, తాటి ఉత్పత్తుల ట్రైనింగ్ హెడ్**

పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన అభినందనీయం. వెదురు వస్తువులు, మట్టి కుండల బాగా నచ్చాయి.

**సౌమ్య, ఐశ్వర్య, హైదరాబాద్**

# మరో మూడు నెలల్లో కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్...?

- కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజుకున్న నాయకత్వ మార్పు చర్చ
- రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం కావచ్చన్న ఇక్బాల్ హుస్సేన్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలతో కలకలం
- పార్టీ గెలుపు కోసం డీకే ఎంతో శ్రమించారని ప్రస్తావించిన ఇక్బాల్
- ఇది విప్లవం కాదు, కేవలం మార్పు మాత్రమేనని వెల్లడి
- నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టీకరణ



**హైదరాబాద్ వెలుతురు జూన్ 29:**
కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై సాగుతున్న ఊహాగానాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఎ. ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. మరో రెండు లేదా మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ఆయన ఆదివారం వ్యాఖ్యానించడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.
డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా అని విలేకరులు ప్రశ్నించగా, ఇక్బాల్ హుస్సేన్ స్పందిస్తూ, "ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో అందరికీ తెలుసు. ఈ విజయం కోసం ఎవరు కష్టపడ్డారో, చెమటోడ్చి పనిచేశారో కూడా అందరికీ తెలిసిందే. ఆయన (డీకే శివకుమార్) వ్యూహాలు, కార్యక్రమాలు ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయాయి," అని అన్నారు. అధిష్టానానికి పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని, సరైన సమయంలో డీకేకు అవకాశం కల్పిస్తుందనే నమ్మకం తమకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదే డీకే శివకుమార్ సీఎం అవుతారా అని అడగ్గా, "అవును, నేను అదే చెబుతున్నాను. రెండు, మూడు నెలల్లోనే నిర్ణయం వెలువడుతుంది. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో సంచలన మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నది దీని గురించే. నేను దాచిపెట్టి మాట్లాడటం లేదు, నేరుగానే చెబుతున్నాను," అని ఇక్బాల్ స్పష్టం చేశారు.
గతంలో సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న చేసిన "విప్లవాత్మక" మార్పుల వ్యాఖ్యలపై మాట్లాడుతూ, "విప్లవం అంటే అర్థం ఏమిటి? రాజకీయాల్లో మార్పులు రావడం సర్వసాధారణం. అర్హులైన వ్యక్తికి అవకాశం ఇవ్వడాన్ని విప్లవం అని అనలేం. సమయం వచ్చినప్పుడు ఎవరికి బాధ్యతలు అప్పగించాలో అధిష్టానం నిర్ణయిస్తుంది," అని వివరించారు. మరో పార్టీ వచ్చి ప్రభుత్వాన్ని పడగొడితే దాన్ని విప్లవం అనవచ్చని, కానీ ఇప్పుడు అలాంటిదేమీ జరగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో బలంగా ఉందని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఈ వార్తలను కేవలం ఊహాగానాలుగా కొట్టిపారేయడంపై ఇక్బాల్ స్పందిస్తూ, "2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో కూడిన అధిష్టానమే నిర్ణయం తీసుకుంది. ఆ విషయం అందరికీ తెలుసు. తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారు. దాని కోసం వేచి చూడాలి," అని అన్నారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ, నిబద్ధత ఉన్నాయని, పార్టీలో ఒకే పవర్ సెంటర్ ఉందని, అది అధిష్టానం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎందరో త్యాగాలు చేశారని, ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు రావాలని అందరూ ఆశిస్తున్నారని, అయితే అది విప్లవం కాదని ఆయన పేర్కొన్నారు.